విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 11 మార్చి 2025 8 పేజీలు

అగ్నిమాపక కేంద్రం అందని ద్రాక్షేనా!

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఏజెన్సీ ముఖ ద్వారమైన కొయ్యలగూడెం పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు అయ్యేనా? అనే అనుమానం కలుగుతోంది. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో శతాబ్దాల కాలం నుంచి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని మండల ప్రజల ఆకాంక్ష. కొయ్యలగూడెం పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం వలన కొయ్యలగూడెం మండలం, బుట్టాయిగూడెం మండలం, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం, నల్లజర్ల మండలాల్లో ఉన్న అనేక గ్రామాలలో అనుకోని పరిస్థితులలో అగ్ని ప్రమాదాలు జరిగితే అగ్నిమాపక శాఖ వారు సకాలంలో ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేస్తే ఆస్తి నష్టం, ప్రాణ నష్టం ఉండదని వివిధ మండలాల ప్రజలు పేర్కొంటున్నారు. ఎన్నికలలో పోలవరం నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి పోటీలలో పాల్గొనే నాయకులు కొయ్యలగూడెం పట్టణంలో డిగ్రీ కళాశాల, అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేస్తాం అని వాగ్దానం చేసిన మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయి తప్ప, వాటిని అమలు పరచడానికి నాయకులకు చిత్తశుద్ధి లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారాలలో మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో బహిరంగ సభలు పెట్టి వాగ్దానాలు చేసినప్పటికీ, వారు చేసిన వాగ్దానా లన్నీ నీటి మూటలుగానే మిగిలి పోతున్నాయి. మండలంలో వివిధ సందర్భాల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్న దాఖలు ఎన్నో ఉన్నాయి. తాటాకు ఇండ్లు కాలిపోయి కట్టు బట్టలతో,ఆస్తి నష్టంతో,మంచినీరు త్రాగడానికి గ్లాస్ కూడా ▶మిగతా 2లో..

ఉపాధి హామీ కూలీల

వేతనాలు తక్షణమే చెల్లించాలి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : గ్రామీణ జాతీయ ఉపాధి పనులు అరకొరగా కల్పిస్తున్నారని, చేసిన పనులకు జనవరి నెల నుండి వేతనాలు చెల్లించలేదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు. సోమవారం కాకినాడ రూరల్ తమ్మవరం, పండూరు పిఠాపురం మండలం ▶మిగతా 2లో..

కొల్లేరులో పెలికాన్ పక్షుల సందడి

విశాలాంధ్ర-ఏలూరు: సైబీరియా నుంచి వలస వచ్చి ఆవాసాలు ఏర్పరచుకున్న పెలికాన్ పక్షులతో ఏలూరు మండలం మాధవాపురం వలస పక్షుల ఆవాస కేంద్రం కళకళలాడుతోంది. అటవీ శాఖ ఏర్పాటు చేసిన స్థంబాల పై వందలాది పెలికాన్ పక్షులు గుంపులు గుంపులుగా చేరి సందడి చేస్తున్నాయి. వీటితోపాటు నత్త గుల్ల కొంగ, చిట్టి పాపల ఒల్లంకి ,చిలుక బాతు, కంచు రెక్కల జకానా, ఊదా జంబు కోడి, తెడ్డు మూతి బాతు, నల్ల తల కంకణం తదితర వలస పక్షులు ఇక్కడ ఆవాసాలలో చేరి చేస్తున్న విన్యాసాలు పర్యాటకులను అబ్బుర పరుస్తున్నాయి. మాధవపురం లోని వలస పక్షుల కేంద్రంలో పక్షుల కోసం అటవీ శాఖ, వన్యప్రాణి యాజమాన్యం ప్రత్యేకంగా చేసిన

ఏర్పాట్లతో పక్షులన్నీ సేదతీరు తున్నాయి. ఇవి సంతానఉత్పత్తి అనంతరం పిల్లలు పెద్ద అయ్యాక ఈ పక్షులన్నీ తిరిగి వాటి స్వస్థలాలకు వలస వెళుతూ ఉంటాయి.

ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళిక

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : హోప్ హైలాండ్‌లో ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎ. రవీంద్రనాథ్ రెడ్డి, పోర్టు అధికారి కెప్టెన్ ధర్మశాస్త్ర, అటవీ, పర్యాటక, మత్స్య, మెరైన్ పోలీస్ శాఖల అధికారులతో కలిసి హోప్ ఐలాండ్‌లో పర్యటించారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం

కార్యాలయం నుంచి హోప్ ఐలాండ్‌కు చేరుకుని అక్కడి ప్రదేశాలను పరిశీలించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అనువుగా ఉన్న పరిస్థితులు, హోప్ హైలాండ్ పరిధి, మడ అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, సందర్శకులకు బోటింగ్ సౌకర్యం ఇతర అంశాలను కలెక్టర్ షణ్మోహన్, ఆయా శాఖల అధికారులతో ఈ సందర్భంగా చర్చించి, వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోప్ ఐలాండ్ ప్రాంతాన్ని పర్యాటక రంగానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయా లన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన ▶మిగతా 2లో..

జనసేన ఆవిర్భావ సభకు

ముమ్మర ఏర్పాట్లు

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర - బ్యూరో కాకినాడ : పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా మార్చి14వ తేదీన జరగనున్న పార్టీ ఆవిర్భావ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలి పారు. సాయంత్రం 4 గంటలకు మొదలయ్యే ఈ సభ దాదాపు ఐదు గంటలపాటు సాగుతుందని చెప్పారు. సభ పర్యవేక్షణ కోసం కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో సోమవారం మీడియాతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్నారని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా ▶మిగతా 2లో..

సెలవు రోజుల్లో మట్టి మాఫియా

- పంట చేలల్లో రొయ్యల చెరువుల తవ్వకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - కాట్రేనికోన : మట్టి మాఫియా, అక్రమ చెరువుల తవ్వకం దారులు ప్రభుత్వ శెలవు దినాల్లో అధికారులు లేని సమయాన్ని వినియోగించుకుని విజృంభిస్తున్నారు. సెలవు కదా అని తమకు ఎందుకులే అనుకుంటూ అధికారులు కూడా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో వారికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో మట్టి మాఫియా చెల రేగి పోయింది. ఇష్టారాజ్యంగా ట్రాక్టర్ల పై మట్టిని రవాణా చేశారు. కాట్రేనికోన శివారు మొండిపోర వద్ద సర్వే నంబర్ 481/2 లోని మూడు ఎకరాల్లోని పంట చేల్లో శనివారం రాత్రి నుండి అక్రమంగా రొయ్యల చెరువులు తవ్వకం ప్రారంభించారు. అక్కడి రైతులు, నివాస కుటుంబాలు ఎవరికి చెప్పుకోవాలో పాలు

పోని పరిస్థితి. స్థానిక రెవెన్యూ సిబ్బంది పత్తా లేకుండా పోయారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే పోలీసులకు చెప్పండి అంటారు. పోలీసులకు చెబితే రెవిన్యూకు చెప్పండి అంటూ అక్రమ చెరువులను నిరోధించకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. భారీ ప్రోక్లైన్లతో ఏ ప్రభుత్వ అనుమతి లేకుండా పంట చేలను ఉప్పునీటి రొయ్యల చెరువులుగా తవ్వేస్తున్న అధికార యంత్రాంగం చోద్యం చూస్తోందని వారు విమర్శిస్తున్నారు. అక్రమ చెరువులను నిలుపుదల చేయాలని ఆదివారం కాట్రేనికోనలో కార్యక్రమానికి విచ్చేసిన డీఎస్పీ, సిఐలకు రైతులు రాత పూర్వక ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్కు, రెవిన్యూ, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదులు పంపామని రైతుల సంసాని శ్రీనివాస్, విత్తనాల రామకృష్ణ, ఎస్ఎస్ఎన్ మూర్తి, గంగాధరరావు, సంసాని వెంకటేశ్వరరావు తెలిపారు. ఇక్కడ చెరువులు తవ్వితే ఉప్పు నీటితో పరిసరాలలోని వరి పంటను శాశ్వతంగా కోల్పోతామని, నివాస కుటుంబాలకు ఉప్పుతో మంచినీరు కొరత ఏర్పడి కుటుంబాలు నివాసం ఉండలేమని వారు వాపోతున్నారు. జల, వాతావరణ కాలుష్యంతో అనారోగ్యం పాలవుతామని ఇకనైనా అధికారులు అక్రమ చెరువుల తవ్వకాన్ని నిలుపుదల చేయాలని సోమవారం కోనసీమ కలెక్టరేట్లో కలెక్టర్‌కు అందించిన వినతిపత్రంలో కోరారు.

మద్యం తాగిన కేసులో రూ. పదివేలు జరిమానా

విశాలాంధ్ర- ఉండి : మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు భీమవరం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ కోర్టు రూ.పది వేలు జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై మహమ్మద్ నసురుల్లా తెలిపారు. ఈ సందర్భంగా నసిరుల్లా మాట్లాడుతూ మద్యం తాగినా, హెల్మెట్ ధరించకపోయినా వాహనదారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. వాహన దారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు తుంగలోకి తొక్కినా, పాటించకపోయినా చట్టం తన పని తాను చేసుకుని పోతుందని తెలిపారు. జరిమానాలకు బలి కావద్దని, నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పంట డ్రాఫ్ లిస్ట్ విడుదల

రైతులు తప్పులుంటే సరి చేసుకోండి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం సరిపల్లె రైతు సేవ కేంద్రంలో గణపవరం మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ సోమవారం ఈ పంట డ్రాఫ్ లిస్ట్ పబ్లికేషన్‌లో పాల్గొన్నారు. గణపవరం మండలంలోని 20 రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట డ్రాఫ్ట్ లిస్టును పబ్లిష్ చేయడం

జరుగుతుందని ఆయన తెలిపారు. జాబితాను ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు చదివి వినిపించడం జరుగుతుందని, దీనిలో ఏమైనా తప్పిదములు ఉంటే సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందికి రాతపూర్వకంగా తెలియజేయాలని. ముఖ్యంగా రైతులందరూ తాము వేసిన వరి రకం, ఈ పంటలోని వరి రకం ఒకే విధంగా ఉండేటట్లు, మిగిలిన విషయాలు కూడా పరిశీలించి తప్పిదములు ఉన్నచో సిబ్బందికి తెలియజేయాలన్నారు. కరెక్షన్స్ అనంతరం ఫైనల్ లిస్ట్ 22 తేదీన మళ్లీ రైతు సేవ కేంద్రాలను పబ్లిష్ చేయడం జరుగుతుందని ఏవో తెలిపారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మాదకద్రవ్యాలు, వాటి దుర్వినియోగం గురించి అవగాహన కల్పించే ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. ఈ ర్యాలీ యువత సమాజంలో మాదకద్రవ్యాల వాడకంతో కలిగే ప్రమాదాలు, డ్రగ్ రహిత సమాజం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి ఉద్దేశించబడిందని

ఆమె అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని నినాదాలతో ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని, పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేస్తూ, మాదకద్రవ్యాల దుష్ప్రభావా లపై సమాచార పత్రికలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.మధురాజు, అధ్యాపకులు సిహెచ్ చైతన్య, స్వరూపరాణి, జి వి రమణ, అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం షాపులో చోరీపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: మద్యం షాపులో చోరీ పై కేసు నమోదు చేసి నట్లుగా ఎస్ఐ ఎం. జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం టి నరసాపురం గ్రామ శివార్లలో గల శ్రీ శ్రీనివాస మద్యం షాపులో పెదవేగి మండలం వెంకట కృష్ణా పురం గ్రామానికి చెందిన కుప్పాల లోకేష్ కుమార్ గుమాస్తాగా పని చేస్తున్నాడు.ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ రాత్రి 10:30 గంటల సమయంలో మద్యం షాపు కట్టి వేసి ఇంటికి వెళ్లి తిరిగి 10వ తేదీ ఉదయం 8:30గంటలకు షాపు వద్దకు వచ్చి చూడగా మద్యం షాపు తాళాలు పగుల గొట్టి షాపులో వున్న సి సి కెమెరాలు ధ్వంసం చేసి హార్డ్ డిస్క్ తో పాటు మద్యం బాటిల్స్ కొంత నగదు సుమారు 50వేలు విలువ చేసే వస్తువులను గుర్తు తెలియని దొంగలు అపహరించినట్లు గుర్తించినట్లు గుమాస్తా లోకేష్ కుమార్ ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కార్యదర్శి బోడ నాగ భూషణం మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా చేసిన సేవ ఆ ఘనత ఒక్క సావిత్రిబాయి పూలేకే దక్కు తుందని అన్నారు. ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ 1848లో పూణేలో బాలికల కోసం పాఠశాలను సావిత్రిబాయి పూలే ప్రారంభించారనీ, ఒక సంఘ సంస్కర్తగా, ఉపాధ్యా యినిగా, రచయిత్రిగా పేరు పొందారని, బాలికల విద్య కోసం ఎంతగానో పని చేసారని పేర్కొన్నారు. ఆమె అడుగుజాడల్లో నడిచి అభివృద్ధి చెందాలని అనీష్ అన్నారు.

ప్రణాళిక (1వ పేజీ తరువాయి)

సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి కె. కరుణాకర్ బాబు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్ఎస్ఆర్ వరప్రసాద్, సెక్షన్ అధికారి ఎం. నాగార్జున, అసిస్టెంట్ టూరిజం అధికారి వి. త్రిమూర్తులు, వాటర్ ఫ్లీట్ అసిస్టెంట్ మేనేజర్ గంగా బాబు, పోర్ట్ సీఐ పి. సునీల్ కుమార్, మెరైన్ ఎస్సై పి. సురేష్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెల్లించాలి (1వ పేజీ తరువాయి)

నవ కొండవరం ఉపాధిహామీ పనులు పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకుని వారి ఆవేదనను మధు మీడియాతో మాట్లాడారు. నిత్యావసరవస్తువుల ధరలు కూలీలు కొనుక్కుతినే పరిస్థితిలో లేవని, దానికి తోడుగా చేసిన పనులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించక పోతే ఉపాధిహామీ కూలీలు పూట గడవని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. డిప్యూటీ సీఎం ఉన్న నియోజకవర్గమని చూడకుండా అధికారులు ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనిముట్లు, మజ్జిగ, మంచినీరు, బరకాలతో నీడ సౌకర్యం ఇలాంటివి ఏమీ లేకుండా పనులు కల్పించడం చాలా బాధాకరమని, వృద్ధులకు, వికలాంగులకు పనిలేదని వీరికి పనికల్పించమంటేబెదిరింపు చర్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. రూ.600లు వేతనం 200 రోజులు పని దినాలు కల్పించి తక్షణమే ఉన్నత అధికారులు వీటి మీద దృష్టి పెట్టి ఈ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎ అధ్యక్షులు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాక రామకృష్ణ, వాసంశెట్టి బాబూరావు, వాసించేటి మణి, చీకట్ల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అందని ద్రాక్షేనా!

(1వ పేజీ తరువాయి)

లేకుండా రోడ్డును పడ్డ కుటుంబాలు అనేకం ఉన్నాయి. ఇటీవల కాలంలో పొగాకు పంట పండించిన రైతులు పొగాకును బ్యారన్‌లో పెట్టి ఉడికించేటప్పుడు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు సంభవించి ఆస్తి నష్టం జరుగుతుంది. రైతు పండించిన పంట కూడా అగ్నికి ఆహుతి అవడంతో లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లుతుందని, అగ్నిమాపక కేంద్రం దగ్గర్లో ఉంటే కొంత మేర ఆస్తి నష్టం జరగ కుండా ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. పశువులకు మేతగా వేసే గడ్డి మేట్లు, పామా యిల్ తోటలు, జామాయిల్ తోటలు కూడా అగ్ని ప్రమాదానికి గురవుతున్నాయి. కొయ్యలగూడెం మండలం, బుట్టాయిగూడెం మండలం, గోపాలపురం మండలంలోని గ్రామాలలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న పుడు జంగారెడ్డి గూడెం నుండి అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపు చేయవలసి వస్తుంది. 14 కిలోమీటర్ల దూరం నుండి అగ్నిమాపక వాహనం వచ్చేసరికి భారీగా ఆస్తి నష్టం జరుగు తుంది. ఎన్నికలలో మాట ఇచ్చిన నాయకులు, సంబంధిత జిల్లా అధికారులు, మండల అధికారులు, మండల కేంద్రమైన కొయ్యల గూడెం పట్టణంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ముమ్మర ఏర్పాట్లు

(1వ పేజీ తరువాయి)

నిర్వహిస్తున్న ఈ సభలో యువతకు మాట్లాడే అవకాశం కల్పించాలని తమ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశించారని తెలిపారు. సభ పూర్తయిన అనంతరం పరిసరాలను శుభ్రం చేయడానికి ప్రత్యేక కమిటీ నియమించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారని అన్నారు. ఉష్ణోగ్రతలు అంతకంతకు పెరుగుతున్నందున సభకు తరలివచ్చే కార్యకర్తల కోసం మజ్జిగ, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నామన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ ఈ సభకు హాజరవు తున్నందున ఆయన భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీస్ డిపార్ట్‌మెంట్ తీసుకుంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస, మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION): BHIMAVARAM

O.S.NO.272/2024

Bonthu Rama Krishna, S/o Raghavulu, aged.56 years, Hindu, Male, Business, R/o Narasanna Cheruvu Palem, H/o Konithiwada Village, Veeravasaram Mandal, W.G.Dt. A.P. ...Plaintiff

And

Donga Naga Laxmi @ Naga and 2 Others ... Defendants

To,

3rd Defendant: Smt.Pala Rohini, W/o Purushotham, House wife, female, aged. 21 years, R/o Mupparthipadu Village, Attili Mandal, W.G.Dt. A.P. ... 3rd Defendant

పై నెంబర్ దావాలో మీరు 3వ ప్రతివాది అయిన మీరు హాజరు నిమిత్తం పైన తెలిపిన కోర్టులో ది.24-03-2025వ తేదిన వాయిదా అయి ఉన్నది. కావున 3వ ప్రతివాది అయిన మీకు ది.24-03-2025 వ తేదిన ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా కాని మీ ప్లీడరు గారి ద్వారా గానీ పైన తెలిపిన కోర్టు నందు హాజరై పై కేసు నందు మీకు గల ఆక్షేపణలు ఉన్న యెడల పైన తెలిపిన తేదిన పై కోర్టు నందు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుప కొనగలరు. లేనిచో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని శ్రీ కోర్టు వారు భావించి, మీ పరోక్షంగా పైన తెలిపిన కేసును తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం

మల్లుల శ్రీనివాసరావు, అడ్వకేట్,

సెల్ : 9441170494

భీమవరం : 10-03-2025

సెస్ బకాయిలు చెల్లించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం

విశాలాంధ్ర -భీమవరం: స్థానిక సంస్థలు జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సుమారు 3 కోట్లు రూపాయల సెస్ బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం(31/17) ఉపాధ్యక్షులు పామర్తి రంగారావు, ప్రధాన కార్యదర్శి ఎం.డి. జుల్ఫిఖర్

అలి కలెక్టర్ చదలవాడ నాగరాణికి మీకోసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు ఆస్తి పన్ను నుండి ఒక్క రూపాయికి 8 పైసలు చొప్పున గ్రంథాలయ పన్ను వసూలు చెయ్యడం జరుగుతుందని, సదరు మొత్తం ఎప్పటికప్పుడు జిల్లా గ్రంథాలయ సంస్థల నిధులకు జమ చేయకపోవడం వలన రాబోయే నెలలకు సిబ్బంది జీతాలు, పెన్షన్లు చెల్లించే అవకాశం ఉండదని, గ్రంథాలయ నిర్వహణకు అవసరమయ్యే నిధులు లేక అభివృద్ధి కుంటుపడుతుందన్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఎన్.సి.హెచ్.రామకృష్ణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సంతృప్తికరంగా జాబ్‌మేళా

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెంలోని లోటస్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా సంతృప్తినిచ్చిందని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో సుమారు 6000 నిరుద్యోగ యువతీ యువకులు రిజిస్టర్ చేయించుకోగా వారిలో 1150 మందికి తొలి విడత జాబ్ నియామక పత్రాలు అందించినట్టు తెలిపారు. మిగిలిన వారికి కూడా సెకండ్ కాల్ లో ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. నిన్నటి జాబ్ మేళాలో వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనంతో పాటు రవాణా సౌకర్యం కూడా కల్పించి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడడంలో లోటస్ యాజమాన్యం సహకరించిందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారిలో గరిష్టంగా 45 వేల నుంచి 13000 కనిష్ట జీతాలు ఇస్తున్నారన్నారు. ఉద్యోగాలు పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి,పుల్లా బాబి,అడపా ప్రసాద్,మైలవరపు రాజేంద్రప్రసాద్,నీలపాల దినేష్,అడబాల రామారావు,రవ్వాడ దుర్గారావు,బయనపాలేపు ముఖేష్,యంట్రాపాటి రాజు,చాపల రమేష్,అడ్డగర్ర సూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ మహిళా నిర్వాసితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర -పోలవరం : పోలవరం ప్రాజెక్ట్ లో ముంపు గ్రామ నిర్వాసిత గ్రామాలను ఖాళీ చేసిన నాటికి 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు,మహిళ వివాహితులకు కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింప చేయాలని ఆదివాసి మహాసభ అధ్యక్షులు మిడియం వెంకటస్వామి, అడ్వకేట్ బాబ్జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పోలవరం తహశీల్దార్ కార్యాలయానికి మండలంలోని కొండ్రుకోట, కొరుటూరు,తూటిగుంట పంచాయతీల నుండి

పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మిడియం వెంకటస్వామి ,అడ్వకేట్ బాబ్జీలు మాట్లాడుతూ మండలంలో మొత్తం 29 గ్రామాలు పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యాయని తెలియజేశారు. రెండవ దఫాగా ఎగువ ఏజెన్సీలో 19 గిరిజన గ్రామాల నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వకపోయినప్పటికీ ఉధృత గోదావరి వరదకు భయపడి 2022 సంవత్సరములో గ్రామాన్ని ఖాళీ చేసి పునరావాస గ్రామాలకు తరలి వెళ్ళవలసిన పరిస్థితి వచ్చిందని తెలియజేశారు. పునరావాస గ్రామాలలో కూడా మౌలిక వసతులను అప్పటికి కల్పించలేదన్నారు.ఇప్పటికీ వసతులు లేక కొన్ని గ్రామాల వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన యువత యువకులకు,మహిళలకు ప్యాకేజీ ఇచ్చేంతవరకు పోరాడుతూనే ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లపేటి మహేశ్వరి, పుట్టి సృజన,కొసుతుల మహేశ్వరి,అరగంటి అఖిల, తొర్లపాటి లక్ష్మి, మాడే అలేఖ్య ,తెలిపేటి సందీప్ రెడ్డి,ఆకుల మౌనిక తదితర అధిక సంఖ్యలో నిర్వాసిత మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు,ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ లతో కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నాణ్యతగల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో పి-4 సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలన్నారు. మూడవ శనివారం ఆయా కార్యాలయాల్లో స్వచ్ఛ-ఆంధ్ర , స్వచ్ఛ-దివాస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం దృష్టికి కొల్లేరు సమస్య

లోక్‌సభ స్పీకర్‌కు నివేదిక సమర్పించిన ఎంపీ మహేష్

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : కొల్లేరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. ఈ మేరకు సోమవారం జరిగిన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించారు. కొల్లేరు వన్య ప్రాణుల అభయారణ్యంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజల జీవితాలు, జీవనోపాధి ఆధారపడి ఉందని, రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో కొల్లేరు విస్తరించి ఉందని, అదే విధంగా

దాదాపు 4 నుండి 5 లక్షల మంది ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని తన నివేదికలో పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు ఆక్వాకల్చర్‌పై ఆధారపడి ఉన్నారని, తరచుగా ఈ ప్రాంతంలో తలెత్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు మునిగిపోయి, ప్రజలు ఆర్థికంగా నష్టాలు చవిచూశారని స్పీకర్‌కు వివరించారు. 1975లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేపల తొట్టెలు ఏర్పాటు ద్వారా 144 మత్స్యకారుల సొసైటీల స్థాపనకు అనుమతి ఇచ్చి, స్థానిక ప్రజలను ఆక్వాకల్చర్ వైపు మళ్లేలా చేసి జీవనోపాధి, అభివృద్ధికి కేంద్రంగా కొల్లేరును నిలబెట్టిందని ఎంపీ స్పష్టం చేశారు. 1999 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతంలోని సుమారు 77 వేల ఎకరా లను వన్యప్రాణుల అభయారణ్యంగా ప్రకటించడంతో ఇక్కడి ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిందని ఎంపీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో క్షీణత వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిందని, సమస్యను పరిష్కరించడంలో సుదీర్ఘ జాప్యం వల్ల ఈ ప్రాంత ప్రజలకు అపారమైన ఆర్థిక ఇబ్బందులు, న్యాయపరమైన చిక్కులు, అనిశ్చితి ఏర్పడిందని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కొల్లేరు ప్రాంత రైతులు, ప్రజలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో స్పీకర్ కు విన్నవించారు.

సావిత్రిభాయిపూలే స్ఫూర్తితో ఉద్యమించాలి

ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి

విశాలాంధ్ర -తణుకు: సామాజిక కట్టుబాట్లు,సంస్కృతి, సాంప్రదాయాలు పేరుతో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా ప్రాణాలను ఫణంగా పెట్టి మహిళల అభ్యున్నతికి పోరాడిన భారతీయ సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జీవితం నేటి తరాలకు ఆదర్శం కావాలని ఏపీ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యు)పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి అన్నారు. సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా సోమవారం తణుకు చెల్లమాంబ రెసిడెన్సీలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పుష్ప కుమారి మాట్లా డుతూ కుల వ్యవస్థకు, పితృస్వా మ్యానికి, పురుషాధిక్య ధోరణులకు వ్యతిరేకంగా మహిళల హక్కుల సాధనకు,నూతన వ్యవస్థ కోసం పోరాడిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అన్నారు. ఆధునిక విద్య ద్వారానే సమాజం బాగుంటుందని భావించి తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 లోనే పూణేలో మొట్ట మొదటిగా బాలికల పాఠశాల ప్రారంభించి మహిళా విద్యకు పూనుకున్నారన్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు తణుకు ఏరియా అధ్యక్షురాలు సావారపు దేవి,కార్యదర్శి వలవల అరుణకుమారి, పట్టపు కృష్ణవేణి, కవల మంగతాయారు, లక్కోజు రాజ్యలక్ష్మి తదితరులు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదలకు ఆవాసాలు కల్పించాలి

విశాలాంధ్ర -నర్సాపురం: ఇళ్ళు లేని నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామని ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, వారికి ఆవాసాలు కల్పించాలని లేనిపక్షంలో ప్రజా పోరాటం తప్పదని సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు హెచ్చరించారు. ఇళ్ల స్థలాలపై కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఏ.పి.మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ఇళ్లు లేని నిరుపేదలు సోమవారం నర్సాపురంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సొంత గృహాలు లేని నిరుపేదలు అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న హామీ నెరవేర్చాలని నెక్కంటి సుబ్బారావు డిమాండ్ చేశారు. మహిళా

సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నెక్కంటి జగదాంబ మాట్లాడుతూ ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్ల క్రితం నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని, టిడ్కో ఇళ్లపై వడ్డీలకు వడ్డీలు పెరిగిపోతున్నాయని సామాన్యులు బతకలేకపోతున్నారని జగదాంబ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ళులేని నిరు పేదలకు వెంటనే ఆవాసాలు కల్పించాలని లేనిపక్షంలో మహిళా ఉద్యమాలను నిర్మిస్తామని జగదాంబ హెచ్చరిం చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఆరేటి మృత్యుంజయ రావు, ఫణి రాజు, పెద్దిరాజు, మరల లక్ష్మి, రాములమ్మ వరలక్ష్మి, పెద్ద సంఖ్యలో ఇళ్లులేని పేదలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనం నిర్మించండి

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: పాడైపోయిన అంగన్వాడీ కేంద్రాన్ని కూల్చివేసి నూతన భవనాన్ని నిర్మించాలని లక్ష్ముడు గూడెం పంచాయతీ సర్పంచ్ మడకం రామలక్ష్మి పేర్కొన్నారు. మండ లంలోని కంగాలవారి గూడెంలో శిథిలావస్థకు చేరిన అంగన్వాడి కేంద్రం వద్ద గ్రామస్తులతో కలిసి సోమవారం ఆమె నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన అంగన్వాడి కేంద్రం లేక పేద పిల్లలు,గర్భిణీ స్త్రీలు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఇక్కడ ఉన్న అంగన్వాడి కేంద్రం

పూర్తిగా పాడైపోయి, తుప్పలతో ఇబ్బందికరంగా ఉందని అధికారులు వెంటనే స్పందించి పక్కా అంగన్వాడి కేంద్రం నిర్మించాలని ఆమె డిమాండ్ చేశారు.

స్వామినాయుడుకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర-ఏలూరు: 35వ జాతీయ సౌత్ జోన్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఏలూరులోని ప్రభుత్వ క్రీడా ప్రాధికార సంస్థ విశ్వనాథ్ భర్తియా స్విమ్మింగ్ పూల్ కి చెందిన బలగ స్వామినాయుడు 50 మీటర్ల బటర్ ఫ్లై విభాగంలో మూడవ స్థానం లో నిలిచి కాంస్య పతకంను కైవసం చేసుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న బలగ స్వామినాయుడును కలెక్టర్ అభినందిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్విమ్మింగ్ కాంపిటీషన్ లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. స్విమ్మింగ్ కాంపిటీషన్‌కు అవసరమైన స్విమ్మింగ్ రేసింగ్ సూట్,రేసింగ్ గాగుల్స్,రేసింగ్ కాప్ ను స్వామినాయుడుకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అందజేసి అభినందించారు. శిక్షకుడు గణేషును కూడా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

చింతలపూడి ఎత్తిపోతలపై ఎన్జిటికి దరఖాస్తు చేస్తాం

– తన పేరుచెప్పి సొమ్ము వసూలు చేస్తే చర్యలు తప్పవు

– ఎంపీ మహేష్ హెచ్చరిక

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో పెండింగ్ లో ఉన్న చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన అన్ని అడ్డంకులను త్వరలోనే తొలగించి చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఏలూరు జిల్లాలో కొందరు టిడిపి నేతలు, కార్యకర్తలు తమ కార్యాలయం పేరు చెప్పి ప్రజల వద్ద సొమ్ములు వసూలు చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఇక నుండి ఎవరైనా ఎంపీ కార్యాలయం పేరు మీద ప్రజల నుండి సొమ్ములు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఎవరైనా తమ పేరు చెప్పి పనులు చేయించడానికి సొమ్ము డిమాండ్ చేస్తే పోలీసులకు గాని, ఎంపీ కార్యాలయంలో గాని తెలియజేయాలని సూచించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నమోదై ఉందన్నారు. అందువలన చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పెండింగ్‌లో ఉండడం జరిగిందని వివరించారు. త్వరలోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలకు అనుగుణంగానే కాలుష్య నివారణకు చర్యలు తీసుకొని ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అనుమతులు కోరతామని చెప్పారు.

అంగన్వాడీలను నిర్బంధానికి గురి చేయడం అమానుషం

విశాలాంధ్ర-కామవరపుకోట: చాలీచాలని వేతనాలతో ఆకలితో అలమటిస్తున్న అంగన్వాడి వర్కర్స్ కు హెల్పర్స్ కు వేతనాలు పెంచమని విజయవాడలో జరిగే ధర్నాకు వెళుతున్న అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్‌ను గృహనిర్బంధానికి గురి చేయడం అమానుషం అని ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంగా ఉన్న 2023 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమకు వేతనాలు పెంచమని 42 రోజులు నిరాహార దీక్షలు చేస్తున్న సమయంలో వారి వద్దకు వెళ్లిన టిడిపి జనసేన బిజెపి ప్రతినిధులు హామీ ఇచ్చి నేడు గత ప్రభుత్వం మాదిరిగా నిర్బంధాలకు గురిచేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది అంగన్వాడీ ల ఆందోళనలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోతుందని హెచ్చరించారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి భరోసా ఇచ్చారు. ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన జలసూత్రం శివ నాగమణి కుటుంబం నివశిస్తున్న పూరిల్లు ప్రమాద వశాత్తు విద్యుదాఘాతంతో పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన శివనాగమణి



కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొంటానని మంత్రి భరోసా ఇచ్చారు తక్షణ సాయంగా రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు ప్రభుత్వం తరపున మరో రూ.5వేలును బాధితులకు మంత్రి అందజేశారు. మంత్రి వెంట స్థానికప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

నేడు చలో విజయవాడ

భారీగా తరలిరండి : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర - ఏలూరు: తమ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)చలో విజయవాడ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూన పాముల విగ్నేష్, భజంత్రీ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. విజయవాడలో ఉదయం గం.10లకు హనుమాన్ పేటలోగల సిపిఐ రాష్ట్ర కార్యాలయం నుంచి ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అలంకార్ ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా నుంచి 100 మంది పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లాలో, ఏలూరు నగర కార్పొరేషన్ తో పాటు, ఇతర ప్రాంతాలలో ఉన్న మున్సిపల్, నగర పంచాయతీ లో గల ఇంజనీరింగ్, ఉద్యోగ, కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమం జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఏలూరులో బోల్తా పడిన జోలో ప్రైవేట్ బస్సు

-స్వల్ప గాయాలతో ప్రయాణికులు సురక్షితం

-ఊపిరి పీల్చుకున్న పోలీసు, రవాణా శాఖ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : గత వారం రోజుల క్రితం ఏలూరులోని జాతీయ రహదారిలో గల చోదిమెళ్ళ గ్రామంలో ప్రైవేట్ బస్సు బోల్తా పడి నలుగురు మృతి చెందిన ఘటన ఇంకా మరువక ముందే తాజాగా మరో ప్రైవేట్ బస్సు బోల్తా కొట్టింది. ఈ ఘటనలో స్వల్ప గాయాలతో ప్రయాణికులు సురక్షితంగా బయట పడటంతో ఇటు పోలీసులు, రవాణా శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం నుండి గుంటూరు వైపు 47 మంది ప్రయాణికు లతో వెళుతున్న జోలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు సోమవారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఏలూరులోని ఆశ్రమం ఆసుపత్రి సమీపానికి వచ్చేసరికి ప్రమాదవశాత్తు అదుపుతప్పి బస్సు బోల్తా కొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా అదురుపాటికి గురికాగా నలుగురు మాత్రమే స్వల్ప గాయాల పాలయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బస్సు ప్రమాద ఘటన సమాచారం అందుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో ఏలూరు రూరల్ ఎస్సై ప్రసాద్, సిబ్బంది ఘటనా స్థల నికి చేరుకొని హుటాహుటిన ప్రయాణికులను బస్సులో నుండి వెలుపలికి తీసే చర్యల్లో నిమగ్నమయ్యారు. జిల్లా ఎస్పీ కెపి.శివ కిషోర్, ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో తీసుకోవా ల్సిన రహదారి భద్రత చర్యలను యుద్ధ ప్రాదిపతికన చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ అఫ్ ఇండియా అధికారులను ఎస్పీ కిషోర్ ఆదేశించారు.

86 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర - పాలకొల్లు: అనారోగ్యాల పాలై, అత్యవసర పరిస్థితుల్లో ప్రవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న నిరుపేద ప్రజలకు,ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. పాలకొల్లు పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలోని, మూడు మండలాలకు చెందిన 86 మంది లబ్ధిదారులకు, రూ 62.33 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోతో, లబ్ధిదారులకు మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చెట్టి బాబు, బోనం చినబాబు,కోడి విజయ భాస్కర్,ఉన్నమట్ల ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చలో గుంటూరు జయప్రదం చేయండి

చేతి వృత్తుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సీతారాం ప్రసాద్

విశాలాంధ్ర -భీమవరం: తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గొర్రెలు, మేకలు పెంపకం దారులు మంగళవారం గుంటూరు కొత్తపేటలో జరిపే ధర్నా ఆందోళన కార్యక్రమాలను జిల్లాలోని గొర్రెలు మేకల పెంపకం దారులు జయప్రదం చేయాలని చేతి వృత్తుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సీతారాం ప్రసాద్ పిలుపునిచ్చారు. ధర్నకు సంబంధించిన కరపత్రాలను సోమవారం భీమవరంలో నాయకులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ లక్షలాదిమందికి జీవనోపాధి కల్పిస్తున్న గొర్రెలు, మేకలు పెంపకం కీలకమైన భూమిక పోషిస్తుందని పశు సంవర్ధక రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. మంగళవారం గుంటూరు కొత్తపేటలో సహకార ఫెడరేషన్ వద్ద జరిగే ధర్నాలో గొర్రెలు, మేకలు పెంపకం దారులు జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీవాలకు పశు వైద్యం తగినంతగా అందుబాటులో లేదని పుట్టిన 100 గొర్రె పిల్లల్లో 20 నుండి 30 శాతం వరకు చనిపోతున్నాయని, జీవాలకు మేత సమస్యగా మారిందని కరువు కాలాల్లో జీవాలు మేపుకోవటానికి కొన్ని చోట్ల అధికారులు వేధింపు ఎక్కువైందని ఆయన అన్నారు. పశువుల ఆసుపత్రిలో పశు వైద్యుల సిబ్బంది కొరత వెంటాడు తుందని దీని తోడు గొర్రెలు మేక లకు సీజనల్ వారీగా వైద్య సౌకర్యం వ్యాక్సిన్లు నటల నివారణ మందులు సక్ర మంగా అందట్లేదని, 1990 సంవత్సరంలో ప్రాథమిక గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు రాష్ట్రంలో మూడు వేల సంఘాలు ఉన్న లక్షలాది మంది పైగా సంఘాల్లో సభ్యులుగా ఉన్న జిల్లా రాష్ట్ర స్థాయిలో ఫెడరేషన్లు ఏర్పడి ఉన్నప్పటికీ నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించక పోవడం చాలా దురదృష్టమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలు ,మేకలకు సంవత్స రానికి నాలుగుసార్లు నట్టాల నివారణ మందులు ఉచితంగా ఇప్పిం చాలని,వాటికి ఉచిత బీమాపథకాన్ని అమలు చేయాలని, 90 రాయితీతో ఐదు లక్షలు విలువ కలిగిన యూనిట్లను ప్రతి గొర్రెల మేకల పెంపకం దారుల కుటుంబా నికి అందించే జీవనోపాధి కల్పించాలని, సీజనల్ వారీగా సన్న జీవాలకు వ్యాక్సిన్ అందించా లని, 50 సంవత్సరాల పైబడిన జీవాల పెంప కం దారులకు నెలకు5 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గుంటూరులో జరిగే ధర్నాలు గొర్రెలు మేకలు పెంపకం దారులు తప్పకుండా హాజరు కావాలని వారు అన్నారు. కార్యక్రమంలో చేతి వృత్తుల సంఘం నాయకులు మల్లుల శ్రీనివాస్, చాంద్ బాషా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధకాండకు నిరసనగా రాస్తారాకో

విశాలాంధ్ర-చింతలపూడి: గతంలో అంగన్వాడీల సమ్మె సందర్భంగా ప్రభుత్వానికి అంగన్వాడీ యూనియన్లకు మధ్య కుదిరిన ఒప్పందాన్ని నేటి వరకు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ జేఏసీ కమిటీలు ఈ తొమ్మిది నెలల కాలంలో ప్రభుత్వ అధికారులకు,

మంత్రులకు అనేకసార్లు సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయమని విన్నవించినా పెడచెవిన పెడుతూ ఒప్పందాలను పరిష్కరించ నందుకు నిరసనగా అంగన్వాడీ జేఏసీ కమిటీలు సోమవారం చలో విజయవాడకు శాంతియుత ధర్నాలకు పిలుపునిచ్చింది. అంగన్వాడీలను విజయవాడ వెళ్లకుండా ఎక్కడికక్కడ ప్రభుత్వ నిర్బంధ కాండను ప్రయోగించి పోలీసు యంత్రాంగంచే నిలువరించే ప్రయత్నం చేసినందున చింతలపూడి అంగన్వాడీ జేసీసీ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి బోసు బొమ్మ సెంటర్లో ప్రభుత్వ నిర్బంధకాండకు వ్యతిరేకంగా, సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తా రాకోకు ఏఐటియుసి, సిఐటియు, సంఘాలు,సిపిఐ,సిపిఎం మద్దతు తెలియజేశాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుర్లపాటి బాబు,సిపిఐ, సిపిఎం,సిఐటియు నాయకులు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో అంగన్వాడీలకు అమలు చేయవలసినటువంటి ప్రభుత్వ ఒప్పందాలు నేటికీ అమలు చేయక కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. హామీల అమలుకు ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి కార్యకర్తలు రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కె. గురవయ్య, సిపిఎం నాయకులు ఆర్.సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు ఎస్కే కాలేశా, సిఐటియు నాయకులు అర్.ధర్మారావు, హమాలీ నాయకులు శివ, చిన్నారావు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కళ కుసుమాలు లఘు చిత్రానికి బెస్ట్ షార్ట్ ఫిల్మ్ అవార్డు

విశాలాంధ్ర-చింతలపూడి: కళ కుసుమాలు అనే లఘు చిత్రానికి ఆంధ్ర-అమెరికా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ వైడ్ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్‌లో బెస్ట్ షార్ట్ ఫిల్మ్‌గా ఎన్నికైనట్లు కథ, రచయిత, దర్శకులు ఉమ్మడి రాజారావు తెలిపారు.

అంతర్జాతీయ పలెటూర్లలో కూడా లఘు చిత్రాలు తీసి అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకో వచ్చు అని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి రాజారావు రుజువు చేశారు. చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి రాజారావు కళలపట్ల ఆకర్షితులై సాంఘిక



నాటకాలలో తన నటన చాతుర్యంతో పలువురి అభినందనలు పొందారు. సాంఘిక నాటకాల అభిరుచితో ఎర్రగుంటపల్లి గ్రామంలో ఉద్యోగం చేస్తూ తన కథ,రచన, దర్శకత్వంతో నిర్మించిన చిత్రాలు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుని గ్రామస్థాయిలోనే కళాకారుల ప్రోత్సహిస్తూ సినిమా ఛాన్సులు కూడాపొందే విధంగా దర్శకత్వంతో కళాకారులకు మంచి గుర్తింపు తెచ్చారు.ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ ఆర్ ఆర్ క్రియేషన్ వారిబ్యానర్లో అనేక లఘు చిత్రాలకు దర్శకత్వం వహించి,నటించి నిర్మించిన" కళ కుసుమాలు" లఘు చిత్రం గతంలో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ ఒడిశాలో బెస్ట్ ఫోక్ ఫిల్మ్ అవార్డు అందుకున్నదని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్ర-అమెరికా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ వైడ్ షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ లో బెస్ట్ షార్ట్ ఫిల్మ్ గా ఎన్నికైనదని తెలియ చేశారు. ఈ చిత్రంలో నటించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియ చేశారు.

పీఎం ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కార్మిక శాఖ అధికారి డాక్టర్ ఆకన లక్ష్మి

విశాలాంధ్ర -భీమవరం: యువత ఉద్యోగ అవకాశాలు పొందేందుకు పీఎం ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారి డాక్టర్ ఆకన లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం పి.ఎం ఇంటర్న్ షిప్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం జరుగుతుందని, టాప్-500 కంపెనీల్లో ఈ పథకం ద్వారా యువతకు అవకాశాలు కలగనున్నాయని ఆమె వివరించారు. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, ఈ నెల 12వ తేదీ వరకు రిజిస్ట్రేషన్

చేసుకోవడానికి గడువుగా వుందన్నారు. టాప్-500 కంపెనీల్లో ఇంటర్న్ షిప్ అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ ప్రోగ్రాంకు ఎంపికైన వారికి నెలకు రూ.5 వేలు చొప్పున ఏడాదికి రూ.60 వేల ఉపకార వేతనం లభిస్తుందని, ఏదైనా కంపెనీలో చేరే ముందు అందజేసే రూ.6 వేలు కూడా యువతకు అందుతుందన్నారు. పీఎం ఇంటర్న్ షిప్ లో చేరే వారికి వ్యక్తిగత బీమా కూడా ఉంటుందని, పి.ఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం సురక్షా బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తారని, దీనికి కావాల్సిన ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే భరిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

తల్లికి వందనంకు సావిత్రిభాయిపూలే పేరు పెట్టాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తల్లికి వందనం పథకానికి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే పేరు పెట్టాలని బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సావిత్రిబాయి పూలే 139 వ వర్ధంతి సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగడాల గంగాధరం, మద్దిబోయిన శ్రీనివాస్, శేఖర్, పంది శ్రీను, సూరి గంగాధర్ రాజు పాల్గొన్నారు.

సేవాభావమే స్కౌట్ అండ్ గైడ్స్ ధ్యేయం

విశాలాంధ్ర - కడియం : ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్కౌట్ అండ్ గైడ్స్ ప్రధాన ధ్యేయం దేశం, సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండ డమేనని ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పి ఎం శ్రీ పాఠశాలల్లో ఉన్న 160 మంది స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు కడియం ఉన్నత పాఠశాలలో 10 వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఐదు రోజులు రెసిడెన్షియల్ పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సోమవారం జాతీయ, స్కౌట్ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్వశిక్ష ఏయంఓ గౌరీ శంకర్, సిఐ అల్లు వెంక టేశ్వరరావు మాట్లాడుతూ మిలిటరీ, పోలీసు ఆఫీసర్లు కావడానికి స్కౌట్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, సిఎంఓ శ్రీనివాస్, ఎంఈఓ మణి కుమార్, స్కౌట్ అండ్ గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.

తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దయాకర్ నియామకంపై హర్షం

విశాలాంధ్ర - కొవ్వూరు : తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గా అద్దంకి దయాకర్‌నీ కాంగ్రెస్ పార్టీ ఎంపికచేయడంపై మాల సంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణ మాలమహానాడు అధ్యక్షులు గా వర్గీకరణ వ్యతి రేకంగా అనేక పోరాటాలు చేసిన వ్యక్తి దయాకర్ అని, అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కె రోశయ్యకు దళిత వర్గాల సమస్యలు తీసు కొని వెళ్లినట్టు రవిప్రకాష్ తెలిపారు

చైతన్య స్కూలులో ప్రీ ప్రైమరీ హౌస్

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి శ్రీ చైతన్య స్కూల్లో సోమవారం ప్రీ ప్రైమరీ హౌస్ కార్యక్రమం నిర్వ హించారు. ప్రైమరీ విద్యార్థులు ప్రాజెక్టు వర్క్ చార్టులో చేపట్టి వివిధ ప్రాజెక్టులను ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి ఈ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఏజీఎం పార్థసాది మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ కార్యక్రమాలు చేపట్టి ఉపాధ్యాయులను ఆకర్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వ సభ్య సమావేశానికి అధికారులు హాజరుకావాలి: ఎంపీడీవో ఝున్సీ రాణి

విశాలాంధ్ర - రాజానగరం : ఈ నెల 12వ తేదీన మండల కేంద్రమైన రాజానగరంలో జరగనున్న మండల ప్రజా పరిషత్తు సర్వ సభ్య సమావేశానికి మండల అధికారులు ప్రతిఒక్కరు తప్పనిసరిగా హాజరు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.ఎ.ఝాన్సీ రాణి సూచిం చారు. ఇందుకు సంబంధించి పత్రిక ప్రకటనను సోమవారం విడుదల చేశారు. ఎంపీడీవో ఝాన్సిరాణి మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ బుధ వారం ఉదయం 10.30 గంటలకు ఎం పీపీ మండారపు సీతారత్నం అధ్య క్షతన స్థానిక మండల సర్వ సభ్య సమావేశం హాల్‌లో ఎంపీపీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశానికి ప్రజాప్రతిని ధులు, జిల్లా అధికారులు, హాజరవుతున్నారని, మండల అధికారులు, సచి వాల యం కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పం చు లు, ఎంపిటీసీలు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

సామర్లకోటలో అంగన్వాడీల అడ్డగింపు

విశాలాంధ్ర - సామర్లకోట : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ చలో అమరా వతి కార్యక్రమానికి బయలుదేరిన అంగన్వాడీలను సామర్లకోటలో పోలీసులు అడ్డగించారు. సోమ వారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్ సిబ్బందితో కలిసి అంగన్వాడీలను నిలువరించారు. వారు అమరావతి వెళ్లకుండా వారిని అడ్డగించి వెనుకకు పంపివేశారు. దీనిపై అంగన్వాడీలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 42 రోజులు పాటు సుదీర్ఘ నిరాహార దీక్షల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా పరిష్కరించకుండా కాలయాపన చేస్తుం దన్నారు. తమ డిమాండ్లు సాధించుకునేందుకు చలో అమరావతి కార్యక్రమం చేపడుతుండగా అంగన్వాడి నాయకులను, కార్యకర్తలను ఎక్కడకక్కడ నిర్బంధించడంతో పాటు హౌస్ అరెస్టులు చేస్తూ కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కనీస వేతనాలు పెంచి, గ్రాట్యుటీ అమలు చేసి, యాప్‌ల పని భారము తగ్గించి, అంగన్వాడీ సమస్యలు పరిష్కరించుకుంటే గతంలో వైసిపి ప్రభుత్వానికి ఏర్పడిన పరిస్థితే కూటమి ప్రభుత్వానికి ఎదురవుతుందని ఈ సందర్భంగా అంగన్వాడి నాయకులు హెచ్చరించారు.

సురెడ్డి శివకుమార్‌కు ఉత్తమ పురస్కారం

విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం : యుద్ధ సమయాల్లో, శాంతి సమయాల్లో అసాధారణ ధైర్యసాహ సాలు, విశిష్ట సేవలకు భారత సాయుధ దళాలు అందించే విశిష్ట పుర స్కారం అవార్డును వంగల పూడి గ్రామానికి చెందిన సురెడ్డి శివ కుమార్ అందుకున్నారు. రాజానగరం నియోజకవర్గంలోని సీతానగరం మండలంలోనీ వంగలపూడి గ్రామానికి చెందిన నావికుడు సురెడ్డి శివ కుమార్ తన విశిష్ట సేవలను గుర్తించిన భారత నావికాదళ నౌక ఇన్స్టిట్యూట్ ఫర్ నేషనల్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఎన్ఎస్ఎస్) ఒడిశా రాష్ట్రంలోని చిలుక లోని అగ్నివీర్ కాడేట్ పాసింగ్ అవుట్ నందు సదరన్ నే వి కమాండర్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ వి.శ్రీనివాస్ చేతులు మీదుగా ఈ నెల 7వ తేదీన ఉత్తమ నేవీ వెటరన్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా మాజీ సైనిక సెల్ చైర్మన్ నున్న మోహన్ రావు చౌదరి విశాలాంధ్రతో సోమవారం చారవాణిలో మాట్లాడుతూ సూరెడ్డి శివ కుమార్ ఉత్తమ పురస్కారం లభించడం హర్షణీయమన్నారు. అత్యంత కీలకమైన ఉత్తమ నేవీ వెటరన్ అచీవ్‌మెంట్ అవార్డును సౌత్ ఇండియాలో తొలిసారిగా దక్కించుకున్న మొట్ట మొదటి వ్యక్తిగా శివ కుమార్ నిలవడం అభినందనీయమన్నారు.దీనిలో భాగంగా అభినందనలు తెలిపారు.

పీజీఆర్ఎస్‌లో ఐదు అర్జీలు

విశాలాంధ్ర - సీతానగరం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ భారతి, తహసి ల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పిజి ఆర్ఎస్‌లో ఐదు అర్జీలు వచ్చాయి. దీనిలో సృజన హౌస్ హోల్డ్ మ్యాపింగ్, జి నాగమణి ఇంటి పన్ను వేయాలని, మిగి లిన మూడు హుందేశ్వరపురం, వంగలపూడి, పురుషోత్త పట్నం నుండి రీసర్వేలో తప్పులను సరిచేయాలని అర్జీ సమ ర్పించారు. సంబంధిత అధికారులకు అర్జీలను పంపించి త్వర లోనే పరిష్కారం అయ్యేలా చూస్తామని అధికారులు అన్నారు.

అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యింది. ఈ ఉత్సవానికి గండేపల్లి మండలం నుండే కాకుండా చుట్టుపక్కల మండలాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయానికి వచ్చి, ఆలయానికి ఎదురుగా ఉన్న కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఒక్కసారిగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ ఉత్సవం మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ దాపర్తి సీతారామయ్య తెలిపారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లును చేయడు జరిగిందని ఈవో ఉండమట్ల రాజేష్ అన్నారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్తుకు అంతరాయం లేకుండా ప్రత్యేకమైన ట్రాన్సఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తాళ్లూరు గ్రామ సర్పంచ్ శీలామంతుల వీరబాబు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, మాజీ మంత్రి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్‌లు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గండేపల్లి ఎస్సై యువి శివనాగబాబు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా భద్రతా చర్యలు చేపట్టారు. సుమారు 20 వేల మందికి పైగా స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

వసతి దీవెన, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర - అనపర్తి : వసతి దీవెన, ఫీజు రీయంబర్స్మెంట్ పథకాలకు సంబంధించి 4,600 కోట్ల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, మేనిఫెస్టోలో కూటమి నాయకులు ఇచ్చిన హామీ మూడు వేల నిరు ద్యోగ భృతి అర్హులందరికీ అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఈ నెల 12న వైసీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన యువత పోరు పోస్టర్ మాజీ ఎమ్మెల్యే సత్తి ఆవిష్కరించారు. 12న రాజ మహేంద్రవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు ఇచ్చే వినతి పత్రం కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదం డ్రులు, పార్టీనేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరే షన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాం బాబు), జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లంక చంద్రన్న, నియో జకవర్గ పార్టీ యువజన భాగం అధ్యక్షులు దుర్గా రెడ్డి, కొండేటి భీమేష్, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నల్లమిల్లి ముర ళి, పోతుల ప్రసాద్ రెడ్డి, సత్యంశెట్టి వెంకటరమణ ఉన్నారు.

మహిళల టైలరింగ్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర - సీతా నగరం: స్వయం ఉపాధి పథకం క్రింద మహిళలకు టైలరింగ్లో శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ ఎమ్ భారతి అన్నారు. ఈ సంద ర్భంగా ఎంపిడిఓ ఎమ్ భారతి మాట్లాడుతూ 2024-25 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుక బడి న తరగతులు బి సి ఎస్ వర్గాలు, ఆర్థికముగా వెనుక బడిన తరగతులు ఈడబ్ల్యూఎస్ వారికి అనగా ఆర్యవైశ్య, రెడ్డి, క్షత్రియ, కమ్మ, బ్రాహ్మిణ్, ఇబిసి సామా జిక వర్గ ముల, కాపు సామాజిక వర్గము వారికి అనగా కాపు, తెలగ బలిజ, ఒంటరి సామాజిక వర్గముల వారలకు చెందిన మహిళలకు భవిష్యత్తుపై భరోసా పెంచేలా స్వయం ఉపాధి పథకము క్రింద టైలరింగులో నిష్ణా తులైన వారితో 45 లేదా 60 లేదా 90 రోజులలో శిక్షణ ఇచ్చి , కుట్టుమిషను ఇవ్వుటకు ప్రభుత్వం మీ గ్రామాల్లో ఉన్న సచివాలయాలు మీసేవ సెంటర్లలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దీనిలో మండలం నుండి బీసీ 66, కాపు 37, కమ్మ 13, క్షత్రియ 15, ఆర్యవైశ్యులు 8, బ్రహ్మన 10, మొదలగు వర్గాలు మొత్తం 164 మంజూరు అయ్యాయని అన్నారు. కావున అర్హులయినా వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

విశ్వశాంతికి హిందూ ధర్మం ఒక్కటే మూలం

విశాలాంధ్ర - కరప : విశ్వశాంతికి హిందూ ధర్మంలోనే అన్ని సద్గుణాలు కలిగి ఉన్నాయని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు టి ఆదిలక్ష్మి పేర్కొ న్నారు. కరప మండలం నడకుదురు గ్రామంలో విజయ గణపతి ఐదవ వార్షికోత్సవాన్ని స్వర్గీయ త్రిపర్ణ మాణిక్యా లరావు జ్ఞాపకార్థం విజయ గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించమన్నారు. గ్రామంలో ఊరేగిం పులు, వేద పండితులతో మంత్రాచరణ, సకల జీవులు సుఖసంతోషాలతో వృద్ధి చెందాలని ఆ విజయ్ గణపతిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడ వెంకట రమణ, ఆలయ కమిటీ సభ్యులు అచ్చిరెడ్డి, శ్రీమన్నారా యణ, కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధికి పి-4 సర్వే

విశాలాంధ్ర - అనపర్తి,పెదపూడి : అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచే విధంగా ప్రోత్సహించడం పి-4 సర్వే (పబ్లిక్, ప్రవేట్, పీపుల్ పార్టనర్‌షిప్) విధానమని మండల విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 సర్వే వేంద్రల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు పి-4 సర్వే దోహదం చేస్తుందని ప్రజలంతా నిర్భయంతరంగా వివరాలు సచివాలయ సిబ్బం దికి అందించి ఓటిపి చెప్పాలని ఆయన కోరారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : గర్భిణులు రక్తహీనత లేకుండా జాగ్రత్తలు పాటించాలని, ఐరన్ ఉండే పోషకాహారం విరివిగా తీసుకోవాలని, అలియాన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల కార్యక్రమంలో భాగంగా అలయన్స్ క్లబ్ కాకినాడ పద్మ రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ ఆధ్వర్యంలో గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ గవర్నర్ అల్లె వనము శ్రీనివాసరావు, ఉప గవర్నర్ పెంకే గోవిందరాజు, క్లబ్ ట్రెజర్ వి ప్రసాద్, కార్యదర్శి వీరభద్రరావు, తెలుగుదేశం పార్టీ కరప మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ యాం జీ లీనా, హెల్త్ సూపర్వైజర్లు రాజగోపాల్, సత్యనారాయణమ్మ, టెక్నీషియన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

13న ఉచిత నేత్ర శిబిరం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పిఠాపురం రోడ్డులోని పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న ఆంధ్ర జూబిలీ బాప్టిస్ట్ చర్చిలో ఈనెల 13వ తేదీ గురువారం ఉచిత నేత్ర శిబిరం నిర్వహిస్తున్నట్టు సంఘ అధ్యక్షులు బివిస్ వందనం, రెవ, డా బి కిరణ్ కుమార్, నాయకులు ఐఈఈ జీవన్ కుమార్ సోమవారం చెప్పారు. వారు మాట్లాడుతూ కాకి నాడ కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆంధ్ర జూబిలీ చర్చి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ శిబిరంలో కంటి సమస్యల కారణంగా ఆపరేషన్‌లు అవసరమైన వారిని ఎంపికచేసి కాకి నాడ కిరణ్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తారని , ప్రజలు ఈశిబిరాన్ని సద్వినియోగించుకోవాలని తెలిపారు.

తడి చెత్త పొడి చెత్తపై అవగాహన

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోనితాటిపాక గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి తాడి ఏసుబాబు పంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటింటా తిరిగి తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యేయర్ధాలు వేరువేరుగా డబ్బాలలో ఉంచాలని, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు వచ్చి చెత్తను సేకరిస్తారని తెలిపారు. అలాగే వంటకాలువలు, రోడ్ల పక్కన చెత్త వేయరాదని కోరారు. మీ చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పారిశుధ్యం, తాగునీటి సమస్యలు ఉంటే పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఆదిత్య యూనివర్సిటీలో ఆధునిక సర్వేయింగ్ పై అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీకి చెందిన అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ఆధునిక సర్వేయింగ్" అనే అంశంపై రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వర్క్ షాప్‌లో అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ విభాగాధిపతి డాక్టర్ వి సాయికృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సర్వేయింగ్‌లోని ఆధునిక సాంకేతికతను పరిచయం చేయడం ప్రస్తుత కాలంలో ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆధునిక సర్వేయింగ్ పద్ధతులు జీపిఎస్, టోటల్ స్టేషన్ వంటి ప్రాక్టికల్ ప్రదర్శన ద్వారా అవగాహన పొందుతారు అని తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ భాస్కర్ రావు రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. ఆధునిక సర్వేయింగ్ పద్ధతులు వ్యవసాయ భూ సంపద నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నీటి వినియోగ సమర్థత పెంచడం, భూసార విశ్లేషణ ఆధారంగా పంట నిర్వహణ మెరుగుపరచడం, భూభాగ నిర్మాణ విశ్లేషణ వంటి అంశాల్లో విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది అని ఆయన తెలిపారు. ఈ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తేజస్విని వ్యవహరిస్తున్నారు.

'హార్నెస్సింగ్ బిగ్ డేటా బిజినెస్ అనలిటిక్స్ విత్ ఒరాకిల్ డేటాబేస్' శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఆదిత్య లెర్నింగ్ అకాడమీ, ఐ డ్యూ విభా ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న "హార్నెస్సింగ్ బిగ్ డేటా బిజినెస్ అనలిటిక్స్ విత్ ఒరాకిల్ డేటాబేస్" అనే అత్యాధునిక అంశం పై 10.03.2025న ఆన్లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం ప్రారంభమైందని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా యమ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న బిగ్ డేటా, బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో ఒరాకిల్ డేటాబేస్ వినియోగాన్ని, మెలకువలను వివరించడానికి అనేక నూతన అంశాలతో కూడిన పటిష్టమైన ప్రణాళిక రూపొందించబడిందని, ఈ కోర్సుకు ప్రస్తుత డేటా అనలిటిక్స్ పరిశ్రమలో అనుభవజ్ఞులు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తారని డా ఎం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇండస్ట్రీ నిపుణులు పాల్గొంటున్నారని, ఈ కోర్సు సాయంత్రం 6:00 నుంచి 7:30 వరకు మార్చి 15, 2025 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా ఎం బి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకడమిక్స్) డా ఎస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డా జి సురేష్, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కో ఆర్డినేటర్ డా ఐ వీరాంజనేయులు, ఐ డ్యూ విభా మేనేజింగ్ డైరెక్టర్ టీవి సురేష్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శిల్పి 'తాళాబత్తుల' సూక్ష్మ బంగారు వరల్డ్ కప్ రూపకల్పన

విశాలాంధ్ర - పెద్దాపురం : ఐసీసీ ఛాంపియన్ షిప్ క్రికెట్ మ్యాచ్లో టీమిండియా మూడవ సారి విజేతగా నిలిచిన సందర్భంగ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ అవార్డు గ్రహీత, పెద్దాపురం పట్టణ బంగారు శిల్పి తాళాబత్తుల సాయి సూక్ష్మ బంగార వరల్డ్ కప్ రూపొందించారు. కేవలం 40 నిమిషాల సమయంలో 100 మిల్లీ గ్రాముల బంగారంతో 10 మిల్లీ మీటర్ల ఎత్తు కల్గిన వరల్డ్ కప్‌ను తయారు చేసి అందరి మన్ననలు పొందుతున్నారు.

ఓట్లు పడలేదని రోడ్లు వేయడం లేదు

కమిషనర్ శ్రీవిద్యకు వినతి

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డులో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడలేదని రోడ్లు నిర్మించడం లేదంటూ వార్డుకు చెందిన ప్రజలు మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్యకు ఫిర్యాదు చేశారు. సోమవారం 13వ వార్డు వైసీపీ కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలో పలువురు ప్రజలు మున్సిపల్ కమిషనరును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డులో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఎక్కువ ఓట్లు పడలేదని తమ వార్డులో రహదారుల నిర్మాణాలు చేపట్టడం లేదంటూ విన్నవించారు. చివరకు రోడ్ల నిర్మాణానికి వేసిన మెటీరియల్ సైతం వెనక్కి తీసుకుపోయారంటూ వారు ఆరోపించారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు ఆలోచించి పట్టణ అభివృద్ధి పథకంలో భాగంగా తమ వార్డులో అవసరమైన చోట్ల రహదారులు నిర్మించి, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

భగవంతుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి : గోరంట్ల

విశాలాంధ్ర - కడియం : భగవంతుని చల్లని చూపు, ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని రాష్ట్ర ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవి రామ్ కిరణ్ వేడుకున్నారు. రాజ మండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండలం వీర వరం వివర్స్ కాలనీలో నూతనంగా పునః నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి నందీశ్వర స్వామి వార్ల విగ్రహ పునః ప్రతిష్ఠ, నూతన చౌడేశ్వరి అమ్మవారి శిలా విగ్రహ త్రైహ్నిక ప్రతిష్ఠలో డాక్టర్ గోరంట్ల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం, సాటివారిని ఆదుకునే దయా గుణం పెరిగిందని అన్నారు. ప్రజలకు ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్న డాక్టర్ గోరంట్ల సామాజిక సేవలకు వెలకట్టలేమని స్థానిక నాయకులు కొనియాడారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డా.రవిరామ్ కిరణ్‌ను పూలమాలలు శాలువాతో సత్కరించి జ్ఞాపికను, ప్రసాదాన్ని అందజేశారు.

ప్రొటోకాల్ రగడ

- వాడివేడిగా పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర - పెద్దాపురం : కౌన్సిల్ సభ్యులంటే మున్సిపల్ అధికారులకు లెక్కలేకుండా పోతుందా..? కనీస మర్యాద ప్రోటోకాల్ పాటించకుండా అధికారుల తీరు అధ్వాన్నంగా ఉందంటూ పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ ధ్వజమెత్తింది. మెప్మా విభాగ అధికారులు నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు కౌన్సిల్ సభ్యులను ఆహ్వానించకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, తృలికి సత్యభాస్కర్, ఆరెళ్ళి వీర్రాఘవులు మాట్లాడుతూ మెప్మా విభాగం అధికారులు ప్రవర్తించిన తీరుపై మండిపడ్డారు. కనీసం మహిళా కౌన్సిలర్లుకు అయిన సమాచారం అందించి ఉంటే బాగుండేదని, కేవలం మెప్మా అధికారులే కౌన్సిల్ సభ్యులను పక్కన పెట్టి అగౌరవపర్చడం సరైన పద్ధతి కాదన్నారు. కౌన్సిలర్ రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో పందులు స్వైర్య విహారంపై పందులు యజమానులతో సమావేశం నిర్వహించాలని గత కౌన్సిల్లో సూచించినా పందుల సంచారంపై చర్యలేవన్నారు.

ప్రతీ వార్డుల్లో కుక్కలు, పందులు స్వైర్య విహారం చేస్తున్నాయని సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుత వేసవి నేపథ్యంలో పట్టణంలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణం లోని ఆయా కమ్యూనిటీ హాల్‌లో జరిగే విందు భోజనాలతో వచ్చే చెత్త మున్సిపల్ శానిటరీ సిబ్బంది ఎత్తుతున్న నేపథ్యంలో పంక్షన్ దారుల వద్ద నుంచి మున్సిపాల్టికి రావాల్సిన సొమ్ములు ఎందుకు వసూలు చేయడం లేదన్నారు. తద్వారా మున్సిపాల్టీ ఆదాయ వనరులకు గండిగొడుతున్నారంటూ మండిపడ్డారు. స్థానిక మెయిన్రోడ్డు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ను ఆదే స్థలం పున నిర్మాణం చేపట్ట లని రాజశేఖర్ కోరారు. కౌన్సిలర్లు సత్యభాస్కర్, వీర్రాఘవులు. విడదాసరి రాజా మాట్లాడుతూ పట్టణం లో పారిశుద్ధ్య పనులు మెరుగుపర్చాలన్నారు. పార్కు నిర్వహణపై మరింత శ్రద్ధ వహించి ప్రజలకు ఆహ్లాద కరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి. డిఈ ప్రకాశరరావు. మేనేజర్ జ్యోతి రాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ ఆయా విభాగాల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కుడుపూడీ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం కన్వీనర్ ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు కార్యాలయంలో సోమవారం పుట్టిన రోజులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు అధ్యక్షులు పిల్లి సుబ్రమణ్యం. నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మట్టపర్తి నాగేంద్ర, కుడిపూడి త్రినాధరావు, వాసర్ల సుబ్బారావు, చిట్టూరి పెద బాబు, కట్టోజు సన్యాయ్య దాసు, దండుమేను రూపేష్, గుత్తుల సుబ్రహ్మణ్యం, కుడిపూడి వెంకటేష్, ఆశెట్టి ఆదిబాబు, జంగా అబ్బాయి, వెంకన్న, సివి రామన్ స్కూల్ కరస్పాండెంట్ రవణం వేణుగోపాలరావు, అడపా శ్రీను, పొల్లంగి రాధాకృష్ణ, బొక్క రామకృష్ణ, దూనబోయిన సింహచలం, గాబ్రియేల్ ఇళ్ల భక్త వత్సలం, గుత్తుల ధర్మ, బత్తిన ప్రసాద్, చప్పిడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్, విత్తనాల మూర్తి, పాలూరి వెంకట్, చిక్కం కిట్టు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి తరలిరావాలి

విశాలాంధ్ర - గోపాల పురం : ఈ నెల 14వ తేదీన పిఠా పురం, చిత్రాడలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి జన సైనికులు అధిక సంఖ్యలో తరలిరావాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సోమరాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గోపాలపురంలోని జనసేన మండల ప్రెసిడెంట్ పోల్నాటి రాజేంద్ర ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రతి మండలానికి రెండు బస్సులను ఏర్పాటు చేశామని, భారీ సంఖ్యలో జన సమీకరణ చేసి అక్కడ నుండి భారీ ర్యాలీతో 150 కిలోమీటర్ల లో గల సభా ప్రాంగణానికి చేరుకోవాలని సువర్ణ రాజు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం టౌన్ ప్రెసిడెంట్ రామలిల్లాధర్, ఉపాధ్యక్షులు గణపతి, కొవ్వూరు పాడు గ్రామ అధ్యక్షులు రాంబాబు, భీమోలు ఉమా, దొండపూడి గ్రామ అధ్యక్షులు షేక్ బద్రి, కరిచర్ల గూడెం స్వామి, కరగపాడు శివ, జనసేన మండల సెక్రటరీ యంత్ర పాటి శ్రీను, పార్టీ నాయకులు కాశీ విశ్వనాథ సనారీ,కార్యకర్తలు పాల్గొన్నారు.

గీత కులాలకు కేటాయించిన బ్రాందీ షాపు ప్రారంభం

విశాలాంధ్ర - ఆలమూరు : కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించిందని మం డల కూటమి నాయకులు కొనియాడారు. మండలంలోని నర్సిపూడి గ్రామంలో లాటరీ విధానంలో షాపును దక్కించుకున్న లబ్ధిదారుడు గుత్తుల శ్రీనివాస్ మద్యం షాపును ఏర్పాటు చేసు కుని సోమవారం దేవి వైన్స్ పేరుతో మండల కూటమి నాయ కులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సలాది నాగేశ్వర రావు, వంటిపల్లి సతీష్, ఈదల సత్తిబాబు, ఒక్కపట్ల లక్ష్మణ్ రావు, తాడి శ్రీనివాస్ రెడ్డి, కేత శ్రీను, కాసా సాగర్, చెలబోయిన శ్రీనివాసు, దంగేటి బాపనయ్య, కాలా జయరాజు, కేతా రాంబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

ఎంపీడీవో ఝున్సీ రాణి

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి కల్పించ డమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధి కారి జె.ఎ.ఝాన్సీ రాణి అన్నా రు. దీనిలో భాగంగా విశా లాంధ్రతో చరవాణిలో సోమవారం ఎంపిడివో ఝాన్సీరాణి మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సం వత్సరానికి సంబంధించి ఆర్థికంగా వెనుకబడిన తరగతులు మహిళల అభ్యుదయం కోసం ఏపీ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా స్వయం ఉపాధి పథకం క్రింద కుట్టు మిషను శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ నెల 8వ తేదీ నుండి నియోజకవర్గ స్థాయిలో శిక్షణ తరగతులు ప్రారంభమైనట్లు చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళ లకు కుట్టుమిషను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి 18 ఏళ్ల నుండి 50ఏళ్ల వయస్సు ఉన్న మహిళలు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న లబ్ధిదారులు తమ తమ రైస్ కార్డు,కమ్యూనిటీ సర్టిఫికెట్, అధార్ కార్డు మొబైల్ తమ వెంట తీసుకు రావాలని సూచించారు. లబ్ధిదారులు నేరుగా వారి కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, మొబైల్ ఫోనుతో వారి సమీపంలోని సచివాలయంలో త్వరితగతిన సంప్రదించాలని కోరారు.

అధ్యాపకుల సమస్యలు పరిష్కరించండి

మంత్రి నాదెండ్లకు గౌరీ నాయుడు వినతి

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం పట్టణానికి చెందిన యువ సాహితీవేత్త, రచయిత, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ అతిథి అధ్యాపక సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ కిలారి గౌరీ నాయుడు కాకినాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను బోధిస్తూ విద్యారంగ అభివృద్ధికి విశేష సేవలను అందిస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలపై డాక్టర్ గౌరీ నాయుడు మంత్రితో చర్చించారు. ఒక కళాశాలలో పర్మినెంట్ అధ్యాపకుల బదిలీలు జరిగినప్పుడు అతిథి అధ్యాపకులను పోస్టు ఖాళీగా ఉన్న డిగ్రీ కళాశాలకు పంపించేలాగ విద్యాశాఖ జీవో జారీ చేసేలాగ కూటమి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నెలవారి ఇచ్చే జీతం గంటల చొప్పున కాకుండా సంవత్సరంలో 12 నెలలు కన్సాలిడేటెడ్ జీతం ప్రభుత్వం ఇచ్చేలాగ ప్రభుత్వం తరపున సహకారాన్ని అందించాలని విన్నవించారు. గత సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ అతిథి అధ్యాపకుల సంఘం నాయకులు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ ఎన్ వర్మ, పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ సమక్షంలో కలిసినప్పుడు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. జనసేన అధ్యక్షుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ తరపున సహకారాన్ని అందిస్తానని మంత్రి మనోహర్ హామీ ఇవ్వటం పట్ల గౌరీ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే పడాల అరుణ, రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ పాలవలస యశస్వినీ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), శాసనమండలి విప్ పిడుగు హరిప్రసాద్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఆంధ్రప్రదేశ్ అతిథి అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

- ఇద్దరు బుకీల సహా 12 మంది అరెస్టు

విశాలాంధ్ర - రాజానగరం : గుట్టుచప్పుడు కాకుండా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ బుకీలు జేబులు గుల్ల చేస్తున్న క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టయింది. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న బ్రిడ్జి కౌంటీలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాపై రాజానగరం పోలీసులు ఆదివారం రాత్రి దాడి చేసి 12మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఉత్తర మండల డీఎస్పీ శ్రీకాంత్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మండలంలోని చక్రద్వారబంధంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న బ్రిడ్జి కౌంటీ, బి-12 విల్లా లో జరుగుతున్న క్రికెట్ బెట్టింగ్లో 12 మందిని అరెస్ట చేశామన్నారు. భీమవరం మండలం బలుసుముడికి చెందిన దండు వెంకటవర్మ అలియాస్ సంతోష్ (31), కర్నాటక రాష్ట్రంలోని రాయచూర్‌కు చెందిన ఇమ్మంది భరత్ కుమార్ (34) బ్రిడ్జి కౌంటీలోని బి-12 విల్లాను అద్దెకు తీసుకున్నరాన్నారు. కొంతమందిని ఆఫీసు బుకీలుగా కాంట్రాక్ట్ విధానంలో నియమించుకున్నారు. వీరు ఆరు నెలల నుంచి ఆన్‌లైన్‌లో పంటర్స్ (కస్టమర్స్) క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారని తెలిపారు. భీమవరానికి చెందిన వినీత్ అనే వ్యక్తి దుబాయ్ నుంచి కన్నడ, ఏపీబుక్ తదితర వెబ్‌సైట్‌లను నిర్వహిస్తుండగా, ఈ ఇద్దరు నిందితులు అతనికి ఆడ్మిన్లుగా ఉన్నారన్నారు. బి.కామ్ వెబ్‌సైట్‌ను కొత్తగా ప్రారంభించి, ఈ బ్రిడ్జి కౌంటీ కార్యకలాపాలను విల్లా నుంచి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆదివారం జరిగిన భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ పై బెట్టింగ్‌లు జరుగుతున్నాయనే సమాచారంతో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఎస్సై కేవీ నాగార్జున దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిలో సంతోష్, భరత్‌కుమార్ ప్రధాన నిందితులుకాగా, 10 మంది ఆఫీసు సిబ్బందని పేర్కొన్నారు. వీరి నుంచి ఏడు ల్యాప్‌టాప్‌లు, 42 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో సీఐ వీరయ్యగౌడ్, ఎస్సైలు పి మనోహర్, కెవి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో బీఎస్పీ కార్యకర్తల సదస్సు

విశాలాంధ్ర - అమలాపురం : విజయవాడలో బహు జన్ సమాజ్ పార్టీ రాష్ట్రస్థాయి కార్యకర్తల మహాసదస్సుకు తరలి వెళ్లిన బీఎస్పీ శ్రేణులు విజయవాడ కార్యక్రమంలో జాతీయ కో ఆర్డినేటర్, బీఎస్పీ రాజ్యసభ సభ్యు లు రాంజీ గౌతమ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే నూత నంగా ఎన్నుకోబడిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్‌ను అభినందించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొల మూరి మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ఉపకరణాల అందజేత

విశాలాంధ్ర - కరప : ఈనెల 17వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు హాజరవుతున్న విద్యార్థులకు శ్రీ చైతన్య, విజయ గాయత్రి యాజమాన్య సంస్థలు ఏర్పాటు చేసిన పరీక్ష ఉపకరణాలను విద్యార్థులకు నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అందించుట జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. వీటిని గ్రామ సర్పంచ్ సాదె ఆశాజ్యోతి కుమార్ చేతుల మీదుగా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో తాతీలు, దేవు వెంకన్న, పేకేటి దుర్గాప్రసాద్, రమేష్, కొండబాబు, గంగాధర్, పండు, తదితరు నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

- పిఠాపురం వైసీపీ ఇన్‌చార్జ్ వంగా గీత

విశాలాంధ్ర - పిఠాపురం : మార్చి 12వ తేదీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సంధర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా వైయస్సార్సిపి అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, రీజనల్ కో-ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల వారీగా కార్యమాలు నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గం వైయస్సార్సిపి ఇంచార్జ్ వంగా గీతావిశ్వనాథ్ అన్నారు. ఈ సంధర్భంగా పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు పార్టీ శ్రేణులందరూ ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఆదే రోజు నిర్వహించబోయే యువత పోరు కరపత్రాన్ని ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. విద్యారంగానికి పెద్ద పీట వేస్తామన్న కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. 12వ తేదీన వైయస్సార్సిపి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామన్నారు. అనంతరం కాకినాడ జిల్లా వైయస్సార్సీపి కార్యాలయానికి వెళ్లి జిల్లా వేడుకల్లో పాల్గొని, అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి నాయకులు గండేపల్లి రామారావు (బాబీ), కొప్పన శివనాథ్, కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్దినీడి సుజాత, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGED

I Bandaru Satyanarayanamma (New name) w/o Gedela AtchiBabu previously called Gedela Satyanarayanamma (Old Name), Address- D.no. 8-5-3, GandhiNagar, kakinada- 533004 Now changed my name from Gedela Satyanarayanamma (Old Name) to Bandaru Satyanarayanamma (New Name) Hence forth I will be called as Bandaru Satyanarayanamma (New Name) for all Purpose.

NAME CHANGED

I,Gedela AtchiBabu (New Name) s/o G.SuryaRao previously called Gedela AtchiBabu (Old Name) Address: D.No. 8-5-3 Gandhi Nagar kakinada Dist. Now changed my name from Gedela AtchiBabu (Old Name) to Gedela AtchiBabu (New Name) Hence forth I will be called as Gedela AtchiBabu (New Name) for all Purpose

మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో కాకినాడ-జొన్నాడ ఆర్అండ్‌బి రోడ్డుపై సోమ వారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రామచంద్రపురం నుండి అమరావతి అసెంబ్లీకి బయలుదేరిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను చూసి చలించిపోయారు. మంత్రి తన కాన్వాయ్‌ని తక్షణమే నిలిపి వేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన స్థానికులు, పోలీస్ సిబ్బంది సహకారంతో ఆమెను మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి కాన్వాయ్‌లో తీసుకువెళ్లి అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి ఆదేశించారు. అనంతరం విజయవాడ అమరావతి అసెంబ్లీ సమావేశాలకు మంత్రి బయలుదేరారు. ఇది గమనించిన స్థానికులు ఆయనను అభినందించారు.

పీజీఆర్ఎస్‌కు 594 అర్జీలు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతి వారం ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, పాడా పిడి శ్రీధర్, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వేదికలో మొత్తం 594 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ వెంకట్రావు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గట్టి వెంకట్రావు 75వ పుట్టినరోజు వేడుకలను సోమవారం భవిత దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేయగా విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన గతంలో వామపక్ష పత్రికలైన ప్రజాశక్తి, విశాలాంధ్ర పత్రికలలో ఆలమూరు నియోజకవర్గం ఇన్చార్జిగా, కపిలేశ్వరపురం, మండపేట, ఆలమూరు మండలాలలో పనిచేశారు. 1999 నుండి 2024 వరకు సీనియర్ పాత్రికేయునిగా కొనసాగుతూ సుమారు 25 సంవత్సరాల పాటు ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య రీత్యా విశ్రాంతి తీసుకుంటున్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ఆట వస్తువులు, స్టేషనరీ సామాగ్రిని అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆయన శ్రేయోభిలాషి, అభిమాని ఎం రమాదేవి, సిపిఐ నాయకులు కే రామకృష్ణ, కే పూర్ణ రెడ్డి, ఉపాధ్యాయులు సత్య కిరణ్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు స్వాగతం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం కాకినాడకు విచ్చేసిన భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు జిల్లా కలె క్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జీ.బిందు మాధవ్, జిల్లా నాల్గోవ అదిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ నిరుపమ, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఆయన మంగళవారం అన్నవరం సత్యనారాయణ స్వామినిదర్శించుకొని, అక్కడి నుంచి తిరిగి రాజ మండ్రి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్‌కు పయనమవుతారు.

అధికారుల నిర్లక్ష్యం.. ఏజెన్సీకి శాపం

అంగన్వాడీ పిల్లలకు గూడు కరువాయే!

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: పేద పిల్లల పౌష్టికాహారానికి నిలయాలైన అంగన్వాడీ సెంటర్ల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం ఏజెన్సీ ప్రాంతానికి శాపంగా మారింది. పేద పిల్లలకు, బాలింతలకు, యుక్త వయసు బాలికలకు పౌష్టిక ఆహారం అందించి వారి శ్రేయస్సుకు సహకరించాల్సిన యంత్రాంగం కనీస వసతులు కల్పించకుండా అంగన్వాడీ సెంటర్లను గాలికి వదిలేస్తున్నాయి. దీనికి నిదర్శనమే ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలోని కంగలవారిగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరి తుప్పలతో నిండి నిర్వహణకు నోచుకోకుండా నిరుపయోగంగా వుంది. ఇక్కడి అంగన్వాడీ కేంద్రం పూర్తిగా పాడై పోవడంతో 8 సంవత్సరాల క్రితం ఐటీడీఏ అధికారుల చొరవతో స్థానికంగా ఉన్న గిరిజన సంక్షేమ ప్రైమరీ పాఠశాలలో ఒక గదిని అంగన్వాడీ కేంద్రానికి కేటాయించారు. 8సంవత్సరాల నుండి ఇప్పటివరకు అంగన్వాడి పేద పిల్లలను స్థానిక

ప్రైమరీ స్కూల్లో ఉంచి అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తుండడంతో శిథిలావస్థకు చేరిన అంగన్వాడీ కేంద్రం నిర్మాణాన్ని పూర్తిగా అధికారులు గాలికి వదిలేసారు. ఈ మేరకు ఉన్నతాధికారులు స్థానిక ప్రైమరీ స్కూల్ పర్యవేక్షణకు వచ్చినప్పుడు సంబంధిత పాఠశాల సిబ్బందికి ఆటంకంగా ఉందంటూ వారు ఆ అంగన్వాడి కేంద్రాన్ని తమ పాఠశాల నుండి తీసివేయాలంటూ ఒత్తిడి చేస్తూ తమ పిల్లలకు ఆటంకం కలిగిస్తున్నారని స్థానిక గర్భిణులు అంగన్వాడి విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సుమారు 11 మంది విద్యార్థులు ఉన్న ఆ ప్రైమరీ పాఠశాలలో స్కూలు నిర్వహణకు అదనపు గదులు ఉన్నాయని, అయినప్పటికీ సాకులు చెబుతూ అంగన్వాడి విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాజకీయ నాయకులు జోక్యం చేసుకుని ప్రైమరీ స్కూల్ నుండి అంగన్వాడీ కేంద్రాన్ని తీసివేయాలని హుకుం జారీ చేయడంతో చేసేదేమీ లేక ఐసిడిఎస్ అధికారులు అద్దె భవనాల వెతుకులాటలో నిమగ్నమయ్యారు. పక్కా అంగన్వాడి కేంద్రం లేక అక్కడ స్థానికులు ఇబ్బందులు పడుతున్నా, అధికారులు ఏమి పట్టినట్లు వ్యవహరిస్తూ, ప్రస్తుతం ఉన్న గూడు నుండి బయటకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేయడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి. అక్కడ గిరిజనుల ఆవేదనను అర్థం చేసుకొని సంబంధిత అధికారులు, పాలకులు అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించి చిత్తశుద్ధి చాటుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

నలుగురు క్రికెట్ బుకీలు అరెస్ట్

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని, పోలీసులకు సమాచారం రావడంతో వారిపై నిఘా ఉంచి నలుగురు క్రికెట్ బుకీలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 13 లక్షల విలువజేసే బెట్టింగ్ ఉపయోగించే సామాగ్రిని స్వాధీనపర్చుకున్నామని భీమవరం డీఎస్పీ ఆర్. జెయసూర్య తెలిపారు, దీనికి సంబంధించి సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం కొద్దిరోజులుగా ఐసీసీ క్రికెట్ ఛాంపియన్షిప్ జరుగుతున్న నేపథ్యంలో, పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో నరసయ్య అగ్రహారం సమీపంలో ఒక ఇంటిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని, పక్కసమాచారంతో, బెట్టింగ్ చివరి రోజైనా ఆదివారం ఇంటిపై దాడి చేసి, బెట్టింగ్ నిర్వహిస్తున్న, గొలగాని.తవిటి నాయుడు, ప్రగడ. నానాజీ, పసమట్ల. నాగ సాయి లక్ష్మీ నరసింహ కృష్ణ చైతన్య వర్మ, కాసబీమకోట. మణికంఠ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 13 లక్షల విలువచేసే. 3 ల్యాప్టాప్ లు, 54 సెల్ ఫోన్లు, 2 నెట్వర్క్ అనుసంధానం చేసే పరికరాలు, 2 టేబుల్స్,4 చైర్స్, స్వాధీనపరుచుకున్నామని ఆయన తెలిపారు, అయితే వీరు ఎంప్లాయిస్ మాత్రమేనని అసలు బెట్టింగ్ నిర్వాహకుడు భీమవరం పట్టణానికి చెందిన మహేష్ వర్మగా గుర్తించామని అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఆయన తెలిపారు, స్వాధీన పరుచుకున్న ల్యాప్‌టాప్‌ను పరిశీలించగా 125 మంది క్రికెట్ బెట్టింగ్ లో ఇన్వాల్వ్ అయి ఉన్నారని, వారు ఎవరన్నది త్వరలోనే గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు, ఈ బెట్టింగ్ ముఠాని చేదించిన వన్ టౌన్ సిఐ, ఎం నాగరాజు, ఎస్ ఐ బి. వై.కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు.

అన్నక్యాంటీన్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం మార్కెట్ రోడ్‌లోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ ఎం సత్యనారాయణ ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు ఆయన లైన్‌లో ఉండి రూ.5 చెల్లించి పేదలతో వెళ్లి ఆహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆహారం నాణ్యతతో పాటు రుచికరంగా ఉందన్నారు. ప్రభుత్వం నిరుపేదల ఆకలి తీర్చేందుకు కేవలం ఐదు రూపాయలకు టిఫిన్ భోజనం అందిస్తుందన్నారు. క్వాలిటీ, క్వాంటిటీ తగ్గితే కఠిన చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు.

అర్జీలను పరిష్కరించాలి : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం: మీకోసంలో ప్రజలు అందజేసిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీక రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన సమస్యల అర్జీలను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కారం చేయాలని తహశీ ల్దార్లను ఆదేశించారు. సంబంధిత పరిధిలోని పర్యటించి ఎండార్స్మెం ట్లను పరిశీలించాలని ఆర్డీఓలను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారానికి తహశీల్దార్లు వ్యక్తిగతంగా మండల పరిధిలో పర్యటించి ఆర్జీదారుల వద్ద సరైన పత్రాలను పొందడానికి నోటీసులు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. శివ న్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కె సి హెచ్ అప్పారావు, వయో వృద్ధుల ట్రిబునల్ సభ్యులు దుర్గాప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ షాన్‌మోహన్‌ని కలిసిన "ఐసాన్ ఎక్స్‌పీరియన్సెస్, చెన్నై"

విశాలాంధ్ర - కాకినాడ : సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ప్రవీణ్‌బాబు డిప్యూటీజనరల్ మేనేజర్ "ఐసాన్ ఎక్స్‌పీరియన్సెస్, చెన్నై" కలెక్టర్ షాన్‌మోహన్‌ని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. వికాస ద్వారా సుమారు 100 మంది అభ్యర్థులకు ఐసాన్ ఎక్స్‌పీరియన్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించామ న్నారు. సీఎస్ఆర్ ద్వారా డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి తమ కంపెనీలో సుమారు రూ. 20వేలు జీతం,ఇన్సెంటివ్స్‌తో బిపిఒ ఉద్యోగం కల్పించనున్నామన్నారు. కార్పొరేట్ హెడ్‌తో మాట్లాడి కాకినాడ లో ఒక బ్రాంచ్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. దీని ద్వారా మరింత మందికి తమ కంపెనీలో ఉద్యోగాలు కల్పిస్తామని ప్రవీణ్‌బాబు కలెక్టర్‌కి వివరించారు. ఈకార్యక్రమంలో వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్‌లచ్చారావు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో కన్నబాబు

విశాలాంధ్ర - కరప : మండలం వేలంగి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో మాజీ మంత్రివర్యులు ఉత్తరాంధ్ర రీజినల్ జిల్లాల కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు పాల్గొని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిపించారు. వేద పండితులు విశేష పూజలు చేసి కన్నబాబుకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి వెంకన్న, సానా శ్రీను, సత్తిబాబు, సర్పంచ్ బుజ్జి, మారెళ్ల వెంకట రమణ, సూరిబాబు పాల్గొన్నారు.